క్లుప్తంగా

నేడు ఎంపీడీఓ కార్యాలయం ప్రారంభం

నల్లచెరువు: ఆధునికీకరణ పనులు పూర్తి చేసుకున్న ఎంపీడీఓ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎంపీపీ రమణారెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు హాజరు కావాలన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



ప్రమాదంలో గాయపడ్డ బయ్యారెడ్డి

కదిరిటౌన్: పట్టణంలోని జీవిమాను సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లచెరువు మండలం గొర్లవాండ్లపల్లికి చెందిన చిన్న బయ్యారెడ్డి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఈయన బైక్‌పై కదిరి పట్టణానికి వెళ్తుండగా అదుపు తప్పి కింద పడిపోయాడు. క్షతగాత్రుడిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రాణాపాయం లేదని తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: కటారుపల్లి పంచాయతీ సాదులవాండ్లపల్లి సమీపంలోని బోగాదమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి విష్ణుదుర్గ, విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. వేద పండితులు వేద మంత్రోచ్చారణ మధ్య విగ్రహప్రతిష్టాపన చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

18న గడప గడపకూ ..

కదిరి అర్బన్: కే.బ్రాహ్మణపల్లి సచివాలయ పరిధిలోని వీరచిన్నయ్యగారిపల్లి, చెర్లోపల్లి, కుమ్మరోళ్లపల్లి క్వార్టర్స్‌లో ఈనెల 18న ఉదయం 7గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ ప్రకాష్ మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

నిబంధనలు 'పాటించలేదు'

ధర్మవరం: ఓపెన్ టెస్ట్, అడ్వాన్స్ టెస్ట్ అంటూ ముందస్తుగా అడ్మిషన్లు చేపడుతున్న సాయికృప జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతలయ్య, కార్యవర్గ సభ్యులు జగదీష్‌లు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందించారు.

25న రాతిదూలం పోటీలు

చెన్నేకొత్తపల్లి: ఈ నెల 25న న్యామద్దల గ్రామంలో రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సెల్: 94931 34951 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వ్యక్తి అదృశ్యం



రెడ్డప్పరెడ్డి (ఫైల్)

ఎన్పీకుంట: ఎన్.రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన కుప్పం రెడ్డప్పరెడ్డి అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఆయన భార్య ఫిర్యాదు చేసిందని ఎస్ఐ సద్గురుడు తెలిపారు. ఎస్ఐ తెలిపిన మేరకు వివరాలు..రెడ్డప్పరెడ్డి భార్య సోమవారం ఉదయం తన కుమార్తె వైద్య సేవల నిమిత్తం కదిరికి వెళ్లింది. సాయంత్రం ఇంటికి రాగా తాళం వేసి ఉండటంతో ఆరా తీయగా తాళం చెవి పొరుగువారి చేతికి ఇచ్చి వెళ్లాడని తేలింది. సెల్‌ఫోన్ కూడా ఇంటిలోనే ఉంది. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నాణ్యత పాటించాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆదినారాయణ

ఎన్పీకుంట: గోవిందురాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు కింద చేపట్టిన పనులను మంగళవారం ఎంపీడీఓ ఆదినారాయణ పరిశీలించారు. నాణ్యత లోపించకుండా పనులు చేయాలని, అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలు లేక పోవడంతో ఆయాను ఎంపీడీఓ ప్రశ్నించారు. పొంతనలేని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

అమడగూరు: జౌకలలో చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలను మంగళవారం హౌసింగ్ డీఈ షామీర్‌బాషా పరిశీలించారు. గ్రామానికి చెందిన నాగభూషణ ఇంటికి బిల్లు ఇవ్వాలని కోరగా గతంలో నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు ఇవ్వడం వీలు కాదన్నారు. కావాలంటే నూతనంగా ఇల్లు మంజూరు చేస్తామని, ఇంటి నిర్మాణం చేపడితే దశల వారీగా బిల్లులు అందిస్తామన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

ధర్మవరం: ప్రతి ఇంటికీ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఆ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూసేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 2వ వార్డులో మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటా తిరుగుతూ ఆయా కుటుంబాలకు పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు పడటంలేదని, కాలువలు లేవని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని రహదారి నిర్మించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు విన్నవించారు. త్వరలో రోడ్డు నిర్మించేలా చర్యలు చేపడుతామని తెలిపారు. మానసిక వికలాంగుడు అయిన తన కుమారుడికి పింఛను ఇప్పించాలని ఓ వ్యక్తి ఎమ్మెల్యేను కోరారు. సదరం క్యాంపులో మరోసారి స్లాట్ బుక్ చేయించి పింఛను వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని లబ్ధిదారులకు అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కౌన్సిలర్ వేముల జయరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

గాండ్లపెంట: పేదల ముంగిటకే సీఎం జగన్ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని కాలనీ, పాత క్వార్టర్స్, మలమీదపల్లిరోడ్డు, మదీనా మసీదు వీధి, అత్తార్ వీధి, చాకలివీధి, రామాలయం, జీనులకుంటరోడ్డు, గంగమ్మగుడి వీధుల్లో మంగళవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతి ఇంటివద్దకు వెళ్లి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. వలంటీర్ల ద్వారా పథకాలు ముంగిటకే అందుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని కాలనీల్లో నీటి సమస్య, విద్యుత్ లైన్ల సమస్య, ఇళ్లు, పింఛన్ల మంజూరు కాలేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజినప్ప, ఈఓఆర్డీ సునీత, సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ తాతం జగన్మోహన్, కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్సీ హైదర్‌వలీ, జేసీఎస్ కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, బీసీ కన్వీనర్ నరసింహాగౌడ్, సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ హైదర్‌వలీ, మాజీ డైరెక్టర్లు మేకల నరసింహులు, పురుషోత్తంరెడ్డి, ఫారుక్, ఉత్తన్న, ఇక్బాల్, నాగరాజు, ఫరూక్, సికిందర్, యూనుస్, ప్రగతి మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి బోనాలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



అమ్మవారికి బోనాలు తీసుకెళుతున్న మహిళలు

● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు దుద్దకుంట శ్రీధర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి

కొత్తచెరువు: మండల పరిధిలోని కేశాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల దేవర మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఇంటినుంచి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లిని ప్రత్యేకంగా రంగురంగుల పూలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. పుట్టపర్తి, ధర్మవరం ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. జిల్లాతోపాటు కర్ణాటక నుంచి కూడా భక్తులు తరలి వచ్చారు. బంధుమిత్రుల రాకతో గ్రామంలోని ప్రతి ఇల్లు సందడిగా మారింది. వేలాదిగా ప్రజలు తరలిరావడంతో గ్రామంలోని వీధులు కిక్కిరిశాయి. ఎంపీపీ గాయత్రి, సర్పంచ్ నరేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఈశ్వరప్ప మృతి తీరని లోటు

● ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



ఈశ్వరప్ప భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

తనకల్లు: వైఎస్సార్ సీపీ నాయకుడు, ఈతోడు ఎంపీటీసీ ఈశ్వరప్ప మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొక్కంటిక్రాస్ ఆర్డీటీ ఆసుపత్రి సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అసువులుబాసిన ఈశ్వరప్ప అంత్యక్రియలు ఆయన స్వగ్రామం రాకుంటపల్లిలో జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి హాజరై ఈశ్వరప్ప భౌతికకాయంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సౌమ్యుడైన ఈశ్వరప్ప వైఎస్సార్ సీపీ కోసం అహర్నిశలు కష్టపడే వాడని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. సర్పంచులు నాగేంద్ర, కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాసులనాయుడు, రామమోహన్‌రెడ్డి, రామ్‌దేశాయ్, శ్రీకంఠారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చంద్రమోహన్, శంకర్ రెడ్డి, గౌడచెర్వు రాజశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వేసవి శిబిరాలను వినియోగించుకోండి



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా

బత్తలపల్లి: వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో జిల్లా వ్యాప్తంగా వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా తెలిపారు. బత్తలపల్లిలోని శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం ఆమె తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కొనసాగుతాయని తెలిపారు చిత్రకళలు, వ్యక్తిత్వ వికాసం తదితర వాటిపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ శిబిరాలను బాలలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం కార్యదర్శి పి.రమ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయాధికారిణి అంజలిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కనగానపల్లి: వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణతో విజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయశాఖ కార్యదర్శి పి. రమ విద్యార్థులకు సూచించారు. స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొత్తగా ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ఆమె తనిఖీ చేశారు. మండల గ్రంథాలయాధికారి గోవిందు పాల్గొన్నారు.

చిల్లవారిపల్లిలో పర్యటించిన పశువైద్యాధికారిణి

తాడిమర్రి: వ్యాధులతో గొర్రెలు మృతి చెందిన చిల్లవారిపల్లి గ్రామాన్ని మండల పశు వైద్యాధికారిణి ఎం.స్వర్ణలత మంగళవారం సందర్శించారు. గ్రామంలోని రైతు కేతిరెడ్డి ఓంశేఖర్‌రెడ్డికి చెందిన గొర్రెలకు పెన్సిలిన్, హిస్టానిల్, బీ కాంప్లెక్స్ మందులు, టాక్సికేర్ టానిక్, నిక్లోసమైడ్ మందులు తాపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సోమవారం మృతి చెందిన కొన్ని గొర్రెలను పోస్టుమార్టం కోసం అనంతపురంలోని ప్రధాన పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చిటుకవ్యాధితో గొర్రెలు మృతి చెందినట్లు తేలిందన్నారు. జబ్బు పడిన వాటికి మందులు తాపించడంతో పాటు ఆహారం అందించాలని గొర్రెల కాపరులకు సూచించారు. జీవాలను చల్లని సమయంలో మాత్రమే మేతకు తీసుకెళ్లాలన్నారు. గతంలో మేతకు తీసుకెళ్లిన ప్రాంతాలకు తీసుకెళ్ల రాదని సూచించారు. వీఏఏ రామాంజినేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో డెంగీకి చెక్



పుట్టపర్తిలోని గణేష్ సర్కిల్‌లో మానవహారం

ప్రశాంతి నిలయం: డెంగీపై అప్రమత్తంగా ఉంటూ వ్యాధి ప్రబలకుండా చూడాలని జిల్లా వైద్యాధికారి వెంకటక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గణేష్ సర్కిల్ వరకు వైద్య ఆరోగ్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. గణేష్ సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. దోమపుట్ట కూడదు, కుట్ట కూడదు, దోమకాటు పెనుప్రమాదం, వేపాకు పొగ దోమలకు సెగ అని సిబ్బంది నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైడేను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లా మలేరియా అధికారి కుళ్లాయప్ప నాయక్, వైద్యాధికారి జ్యోత్స్న, ఫణీంద్ర సాయి, సీహెచ్ఓ నగేష్ పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: డెంగీ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మలత, పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ శ్రావణి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి జయరాంనాయక్ సూచించారు. పట్టణంలోని ఆరు అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది మంగళవారం ర్యాలీ చేపట్టారు.

గాండ్లపెంట: పీహెచ్‌సీ వైద్యాధికారులు మహేశ్వర మారుతి, బాబా పక్రుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు.

తలుపుల: మండల కేంద్రంలో వైద్యాధికారులు మున్వర్‌బాషా, సల్మా ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బ, మలకవేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు నాగేంద్రనాయక్, రాజేంద్ర, ఎంపీహెచ్ఈఓ రవీంద్రనాథ్‌లు డెంగీ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.

తాడిమర్రి: కునుకుంట్ల గ్రామంలోని సచివాలయంలో డాక్టర్ జ్యోతిర్మయి గ్రామస్తులకు దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి చుట్టూ మురుగునీరు లేకుండా జాగ్రత్త పడాలన్నారు.

నల్లమాడ: రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రెడ్డిపల్లిలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కృష్ణప్రసాద్, సీహెచ్ఓ రామాంజులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ వ్యాధిని అరికట్టొచ్చని ఎన్ఎస్ గేటులో వైద్య సిబ్బంది ర్యాలీ చేశారు. హెల్త్ ఆఫీసర్ పార్వతి, పీహెచ్ఎన్ పద్మావతి, సూపర్‌వైజర్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కనగానపల్లి పీహెచ్‌సీ డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ చేశారు

అధికారులతో చర్చించి ఆదుకుంటాం



కాలిపోయిన కూల్‌డ్రింక్స్ దుకాణాన్ని పరిశీలిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: మండల కేంద్రంలోని పీర్ల చావిడి పక్కన సోమవారం విద్యుత్ ప్రమాదంలో కాలిపోయిన కూల్‌డ్రింక్స్ దుకాణం, టీ స్టాల్‌ను డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. కూల్‌డ్రింక్స్ యజమాని అల్లాబకాష్, టీ స్టాల్ యజమాని పూర్ణారావ్‌తో మాట్లాడారు. రూ.6.50 లక్షల నష్టం జరిగిందని కూల్‌డ్రింక్స్‌షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులతో మాట్లాడి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, ఆనంద రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: గుండెపోటుకు గురై శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శివంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త వడ్డె బేల్దారి శీనాను డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

నేడు ఎమ్మెల్యే దుద్దుకుంట పర్యటన

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ తెలిపారు. ఉదయం 8 గంటలకు చారుపల్లి పంచాయతీలోని సీ.రెడ్డిపల్లివారిపల్లిలో నూతనంగా నిర్మించిన తారురోడ్డును ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. 8-15 గంటలకు చారుపల్లిలో నూతన సచివాలయాన్ని, 8-45 గంటలకు రెడ్డిపల్లి సచివాలయాన్ని, 9-15 గంటలకు ఎస్.ఎనుమలవారిపల్లి రోడ్డును, 9-30గంటలకు దేవరగుళ్ల రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. 10 గంటలకు నల్లమాడలో సచివాలయ భవనాన్ని, 10-30 గంటలకు గూడమేకలపల్లి రోడ్డును, 11 గంటలకు కాయలవాండ్లపల్లి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు.

వాల్మీకి బోయ విద్యార్థులకు పురస్కారాలు

పుట్టపర్తి: వాల్మీకి బోయ విద్యార్థులకు ఈ నెల 27వ తేదీన పుట్టపర్తి సాయి ఆరామంలో ప్రతిభా పురస్కారాలు అందిస్తామని జిల్లా వాల్మీకి బోయ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం నేతలు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ చదివి 450 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులకు, ప్రైవేటు పాఠశాలలో చదివి 475 మార్కులు సాధించిన విద్యార్థులకు, ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివి 800 మార్కులు వచ్చిన విద్యార్థులకు, ప్రైవేటు కళాశాలలో చదివి 850 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలందిస్తామన్నారు. ఈనె 23లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు ఎనుములపల్లి కేశప్ప (సెల్ నంబర్-9490196605)ను సంప్రదించాలన్నారు.

అసత్య కథనాలతో ప్రజలను మభ్యపెట్టొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి

● ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి

అమడగూరు: పత్రికల్లో అసత్య కథనాలు వండివార్చి ప్రజలను మభ్యపెట్టే పనులు చేయవద్దని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటి బిల్లు అందక ఆత్మహత్యాయత్నం అనే కథనంతో మంగళవారం ఎల్లో మీడియాలో ప్రచురితమైన కథనాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. జౌకలకు చెందిన నాగభూషణం సోమవారం తుమ్మల గ్రామ సచివాలయం వద్దకు వచ్చి ఇంటికి బిల్లులు పెట్టాలని కోరాడని, అయితే ఇంటి నిర్మాణం పూర్తయి రెండేళ్లవుతోందన్నారు. గతంలో నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు ఇవ్వడానికి నిబంధనల మేరకు వీలు కాదని హౌసింగ్ అధికారులు నాగభూషణంకు తెలియజేశారన్నారు. అయితే ఎల్లో మీడియాలో దీనిపై అసత్య కథనాలు రాశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అవినీతికి తావులేదన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. అప్పట్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకున్నా జన్మభూమి కమిటీ సభ్యులు లంచాలకు పాల్పడి బిల్లులు డ్రా చేయించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హౌసింగ్ అధికారులు ఎలాంటి సిఫార్సులు లేకుండా అర్హత కలిగిన వారికి గృహాలను మంజూరు చేస్తూ నిర్మాణాలు జరుగుతున్న వాటికి దశల వారీగా బిల్లులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎల్లో మీడియాలో అసత్య కథనాలు ప్రచురించడం మానుకోవాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

ఓడీ చెరువు: మండలంలోని తిప్పేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీఓ పోలప్ప మంగళవారం జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డితో కలసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అర్హత ఉండి ఇల్లు మంజూరు కాని వారు ఎవరైనా ఉంటే వారికి కూడా మంజూరు చేస్తామన్నారు.

విద్యుత్ సిబ్బందికి గాయాలు

తనకల్లు: విధుల్లో ఉండగా విద్యుత్ గ్రేడ్-2 లైన్‌మెన్, కాంట్రాక్ట్ ఉద్యోగి గాయపడ్డారు. తనకల్లు-1 గ్రామ సచివాలయంలో గ్రేడ్-2 లైన్‌మెన్‌గా పనిచేస్తున్న సురేష్ ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగి హరితో కలిసి బొరుగుల ఫ్యాక్టరీ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేయడానికి వెళ్లారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె పక్కనే ఉన్న గేటుపై పడింది. అక్కడే ఉన్న సురేష్, హరికి బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విత్తన వేరుశనగ కోసం పేర్లు నమోదు చేసుకోండి

ధర్మవరం రూరల్: ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసుకునే రైతులు విత్తన కాయల కోసం బుధవారం నుంచి రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి చెన్నవీరాస్వామి తెలిపారు. ఆధార్ జిరాక్స్, ఫోన్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. 30 కేజీల బస్తా రూ.1674 కాగా ఒక్కో రైతుకు మూడు బస్తాల చొప్పున పంపిణీ చేస్తామని తెలిపారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం నుంచి విత్తన వేరుశనగ పంపిణీకి రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ ఉదయ్ కుమార్ తెలిపారు.

ఆర్‌బీకేకు చేరిన వేరుశనగ

నల్లచెరువు: మండల పరిధిలోని ఎం.అగ్రహారం రైతు భరోసా కేంద్రం పరిధిలోని చెవిటివారిపల్లి గ్రామానికి 334 బ్యాగులు, పి.కొత్తపల్లి గ్రామానికి 334 బ్యాగుల కే-6 రకం వేరుశనగ విత్తన కాయలు అందాయని ఎంఏఓ భారతి తెలిపారు. 30 కేజీల బ్యాగు పూర్తి ధర రూ. 2790 కాగా రాయితీ పోను రూ.1674 ధరతో విక్రయిస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అమడగూరు: సైబర్ నేరాల పట్ల అప్రమతంగా ఉండాలని సీఐ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆయన జౌకల గ్రామంలో గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. సమాజంలో అనేక రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా ఓటీపీ లేదా ఆధార్ నంబరు కావాలని అడిగితే ఇవ్వకూడదన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే 100 నంబరుకు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటనారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

గాండ్లపెంట: మలమీదపల్లిలో మంగళవారం కదిరి అటవీశాఖ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ రామచంద్రనాయక్ పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను వినియోగించరాదని, విరివిగా మొక్కలు నాటాలని, పరిసరాలశుభ్రత పాటించాలని సూచించారు. బీట్ ఆఫీసర్ భాస్కర్, సిబ్బంది హరిప్రసాద్, సుధాకర్‌బాబు పాల్గొన్నారు.